ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 01.07.2024 సమయం: 1810 గంటలు

ముఖ్యాంశాలు

1. ఈరోజు నుంచి అమల్లోకి వచ్చిన మూడు కొత్త న్యాయచట్టాలు దేశంలో అత్యంత ఆధునిక నేర న్యాయ వ్యవస్థకు దారి తీస్తాయని కేంద్ర హోంమంత్రి అమిత్ షా చెప్పారు.
2. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈరోజు గవర్నర్ రాధాకృష్ణన్ ను రాజ్ భవన్ లో కలుసుకున్నారు.
3. విద్యుత్ కొనుగోళ్లలో అవకతవకలకు సంబంధించి ప్రభుత్వం ఏర్పాటు చేసిన విశ్రాంత న్యాయమూర్తి నరసింహారెడ్డి విచారణ కమిటీని తొలగించాలన్న మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖరరావు పిటీషన్ ను హైకోర్టు కొట్టివేసింది.
4. సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన ఆదేశాల మేరకు నాందేడ్ జిల్లాలోని బాబ్లీ ప్రాజెక్టు 14 గేట్లు తెరిచి, నీటిని ఈరోజు నుంచి దిగువకు వదులుతున్నారు.

CRIMINAL LAWS

ఈరోజు నుంచి అమల్లోకి వచ్చిన మూడు కొత్త న్యాయచట్టాలు దేశంలో అత్యంత ఆధునిక నేర న్యాయ వ్యవస్థకు దారి తీస్తాయని కేంద్ర హోంమంత్రి అమిత్ షా చెప్పారు. ఈ చట్టాలు పూర్తిగా దేశీయ చట్టాలని ఆయన తెలిపారు. భారతీయ విలువలు ఆధారంగా రూపొందించిన ఈ చట్టాలు బాధితులకు సత్వర న్యాయం అందిస్థాయని ఆయన కొత్త ఢిల్లీలో ఈరోజు మీడియాతో మాట్లాడుతూ తెలిపారు. ఇంతకుముందు పోలీసుల హక్కులు పరిరక్షించబడ్డాయని, ఇకపై బాధితులు, ఫిర్యాదుదారుల హక్కులు కూడా పరిరక్షించబడతాయని చెప్పారు. రాజ్య ద్రోహం చట్టాన్ని ప్రభుత్వం రద్దు చేసి, దేశ ద్రోహం చట్టం తీసుకువచ్చిందని హోంమంత్రి వివరించారు. మహిళలు, పిల్లలపై జరిగే నేరాలకు కొత్త చట్టాలు ప్రాధాన్యం ఇస్తాయని చెప్పారు. క్రూరమైన మూకుమ్మడి అత్యాచారాలకు కనీసం 20 సంవత్సరాలు కారాగార శిక్ష లేదా యావజ్జీవ శిక్ష, అలాగే మైనర్ అత్యాచారం కేసులో మరణశిక్ష పడుతుందని అమిత్ షా వివరించారు. కాగా, ఈ కొత్త చట్టాల ద్వారా ఆన్ లైన్ లో ఎఫ్.ఐ.ఆర్ ధాఖలు చేయవచ్చు. ఇవాళ్టి నుండి అమల్లోకి వచ్చిన భారతీయ న్యాయ సంహిత చట్టంలో భాగంగా  తెలంగాణలో తొలి కేసు నమోదైంది. హైదరాబాద్ లోని పి.వి.నరసింహారావు ఫ్లై ఓవర్ పై డివైడర్ ను ఢీకొట్టి, గణేష్ అనే డ్రైవర్ మరణించిన కేసుకు సంబంధించి భారతీయ న్యాయ సంహితలోని 104వ నిబంధన కింద తొలి ఎఫ్.ఐ.ఆర్ నమోదైంది. చార్మినార్ పోలీస్ స్టేషన్  పరిధిలో నంబర్ ప్లేట్ లేకుండా ప్రయాణిస్తున్న  బైకర్ పై  భారతీయ న్యాయ సంహితలోని సెక్షన్ 281 మోటార్ వెహికిల్ చట్టం కింద కేసు నమోదు చేశారు.. కొత్త చట్టం ప్రకారం డిజిటల్ ఎఫ్ ఐ ఆర్ నమోదు చేసినట్లు డీజీపీ ఆఫీసు ట్వీట్ చేసింది.

NSD

CM MEET GOVERNOR

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈరోజు గవర్నర్ రాధాకృష్ణన్ ను రాజ్ భవన్ లో కలుసుకున్నారు. వీరి మధ్య జరిగిన సమావేశంలో త్వరలో చేపట్టనున్న మంత్రివర్గ విస్తరణ, రానున్న అసెంబ్లీ సమావేశాల అంశం అసెంబ్లీలో ప్రవేశపెట్టే బిల్లులు, రాష్ట్ర పునర్ విభజన తరువాత ప్రభుత్వ ఆస్తుల పంపిణీ అంశం చర్చకు వచ్చినట్టు సమాచారం. కాగా, రేవంత్ రెడ్డి ఇటీవల ఢిల్లీ పర్యటనలో కాంగ్రెస్ సీనియర్ నేతలు సోనియాగాంధి, రాహుల్ గాంధి తదితరులను కలుసుకున్నారు.

మిడ్ డే

KCR – HIGH COURT

యాదాద్రి, భద్రాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రాల నిర్మాణం, ఛత్తీస్ గడ్ నుంచి  విద్యుత్ కొనుగోలు ఒప్పందంలో అవకతవకలపై  రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన జస్టిస్ L నరసింహారెడ్డి కమిషన్ చెల్లుబాటుపై రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, BRS పార్టీ అధినేత చంద్రశేఖర్ రావు  దాఖలు చేసిన పిటిషన్ ను హై కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఆలోక్ ఆరాధే నేతృత్వంలోని ధర్మాసనం కొట్టి వేసింది. విద్యుత్ కొనుగోళ్ళపై వచ్చిన ఆరోపణలను కమిషన్ విచారించవచ్చని స్పష్టం చేసింది. గత ప్రభుత్వంలో  విద్యుత్ కొనుగోళ్ల అవకతవకలు జరిగాయని వచ్చిన ఆరోపణలపై రాష్ట్ర ప్రభుత్వం జస్టిస్ ఎల్ నరసింహారెడ్డి నేతృత్వంలో విచారణ సంఘాన్ని గత మార్చి 14వ తేదీన ఏర్పాటు చేసింది.

మిడ్ డే

కోమటిరెడ్డి వెంకటరెడ్డి

ప్రభుత్వ ఆస్తులను కాపాడాలని,  ప్రభుత్వ స్థలంలో అక్రమంగా ఎలాంటి నిర్మాణాలు చేపట్టిన వెంటనే తొలగించాలని రోడ్లుభవనాల శాఖామంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అధికారులను

ఆదేశించారు. నల్లగొండ జిల్లా కేంద్రంలో ఈరోజు పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ.... నల్గొండ జిల్లా అభివృద్ధిలో రాజీ లేకుండా పనిచేస్తానని, హైదరాబాద్ తర్వాత స్థాయిలో నల్గొండ జిల్లాను అభివృద్ధి చేస్తామన్నారు.. 90 కోట్ల రూపాయల వ్యయంతో నీలగిరి సాంస్కృతిక నిలయంతో పాటు జిల్లా కలెక్టరేట్ వద్ద మరో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను నిర్మిస్తామని అన్నారు.

పిటిసి నల్లగొండ

అదిలాబాద్

ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్, ఇంద్రవెల్లి మండలాల్లో పలు అభివృద్ధి పనులకు పంచాయత్ రాజ్, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ప్రారంభోత్సవాలు, శంఖుస్థాపనలు చేశారు. ఈరోజు జిల్లాలో ఉట్నూర్ మండలంలోని రామలింగంపేట్ గ్రామం నుండి శ్యామ్ నాయక్ తాండ వరకు 3 కోట్ల 75 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన తారు రోడ్డు, బ్రిడ్జిని సీతక్క ప్రారంభించారు. ఇంద్రవెల్లి మండల కేంద్రంలో ఇంద్రవెల్లి అమరవీరుల స్మారకార్థం కోటి రుపాయలతో నిర్మించే స్మృతి వనానికి మంత్రి శంఖుస్థాపన చేసి పనులు ప్రారంభించారు.

పిటిసి అదిలాబాద్

థర్మల్ పవర్

భద్రాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ అగ్నిప్రమాదం పై అధికారులతో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చర్చించారు. ఈ రోజు మధిరలోని తన క్యాంపు కార్యాలయంలో జెన్ కో థర్మల్ అధికారులు, చీఫ్ ఇంజనీర్లతో సమావేశమై.. అగ్నిప్రమాద ఘటనపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.

రేపు భోపాల్ నుంచి వచ్చే బిహెచ్ఇఎల్ బృందం BTPS ను సందర్శించి, ఎంత నష్టం జరిగిందో అంచనా వేస్తారని అధికారులు విక్రమార్కకు తెలిపారు.

పిటిసి భద్రాద్రి కొత్తగూడెం

BTPS

కొత్తగూడెం జిల్లా పాల్వంచలో థర్మల్ విద్యుత్ కేంద్రం KTPS లో బాయలర్ ట్యూబ్ లీకేజి, భద్రాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రంలో పిడుగుపాటు కారణంగా విద్యుత్ ఉత్పత్తి నిలిచిపోయింది. ఇందువల్ల రాష్ట్రంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగవచ్చు. రెండు ప్లాంట్లు మూతబడటంతో 13 వందల 20 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి నిలిచిపోయింది. రాష్ట్ర విద్యుత్ గ్రిడ్ కు విద్యుత్ కొరత ఏర్పడుతుందని అధికారులు తెలిపారు. బాయలర్ ట్యూబ్ లీకవ్వడంతో 800 మెగావాట్ల యూనిట్ పని చేయడం లేదు. మరో 250 మెగావాట్ల యూనిట్ లో మరమ్మత్తులు జరుగుతున్నాయి. భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్ లోని 270 మెగావాట్ల యూనిట్ పిడుగుపాటు వల్ల దెబ్బతింది.

PTC/BKGM

BABLI

సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు మహారాష్ట్రలోని నాందేడ్ జిల్లాలో వున్న బాబ్లీ ప్రాజెక్టు 14 గేట్లను ఈరోజు తెరిచి, నీటిని కిందకు వదులుతున్నారు. మహారాష్ట్ర – తెలంగాణ సాగునీటి అధికారుల సమక్షంలో గోదావరి జలాలను విడుదల చేశారు. సుప్రీంకోర్టు ఆదేశాలకు అనుగుణంగా ప్రతి సంవత్సరం జులై 1వ తేదీన ఈ గేట్లను ఎత్తి అక్టోబర్ 28 వరకు తెరిచి వుంచుతారు. వర్షాకాలంలో దిగువన 80 కిలోమీటర్ల దూరంలో వున్న శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు నీరు చేరుకోవడానికి ఈ ఏర్పాటు జరిగింది. కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలోని మేడిగడ్డ బ్యారేజీ వద్ద జలమట్టం నిన్న ఆకస్మికంగా పెరిగింది. అన్నారం బ్యారేజి నుంచి కూడా నీరు వచ్చి

చేరుతోంది. మేడిగడ్డ బ్యారేజీ వద్ద చేపట్టిన పనులు పూర్తి కావస్తున్నాయని సాగు నీటి శాఖ అధికారులు తెలిపారు.

DESK

మంచిర్యాల – బొగ్గు

కేంద్రం చేపట్టిన బొగ్గు బ్లాక్ ల వేలాన్ని నిరసిస్తూ తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం TBGKS ఆధ్వర్యంలో సింగరేణి వ్యాప్తంగా ఆందోళన చేపట్టారు. ఈ నిర్ణయానికి వ్యతిరేకంగా దశల వారీగా తమ సంఘం నిరసన కార్యక్రమం చేపడుతుందని TBGKS ఉపాధ్యక్షుడు పెటం లక్ష్మణ్ తెలిపారు. అన్ని గనులు, డిపార్ట్మెంట్లో ఈ నిరసన చేపట్టారు. బొగ్గు గనుల బ్లాక్ ల వేలం నిలిపివేయాలని డిమాండ్ చేశారు. మంచిర్యాల జిల్లాలోని శ్రీరాంపూర్, మందమర్రి, బెల్లంపల్లి డివిజన్ లలో కార్మికులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేసి అధికారులకు వినతి పత్రాలు అందించారు.

పిటిసి మంచిర్యాల

భద్రాద్రి కొత్తగూడెం - బొగ్గు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని మణుగూరు ఏరియాలో గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు బొగ్గు ఉత్పత్తికి అంతరాయం ఏర్పడింది. దాదాపు 4 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి పనులకు ఆటంకం ఏర్పడిందని అధికారులు తెలిపారు. వర్షపు నీరు నిల్వ ఉండడంతో గనుల్లోని అంతర్గత రహదారుల్లో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.

పిటిసి భద్రాద్రి కొత్తగూడెం

BRS LETTER

గంజాయి, మాదక ద్రవ్యాల విక్రయాలు అరికట్టేందుకు ఒక ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బి.ఆర్.ఎస్ పార్టీ డిమాండ్ చేసింది. ఈ మేరకు కుత్బుల్లాపూర్ బి.ఆర్.ఎస్ ఎమ్.ఎల్.ఏ కె.పి.వివేకానంద రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ ముఖ్యమంత్రికి ఒక లేఖ వ్రాశారు. గంజాయి, మాదక ద్రవ్యాలు విరివిగా లభ్యం కావడాన్ని అరికట్టాలని, విద్యార్థులు, యువత భవిష్యత్ ను పరిరక్షించే దిశగా కట్టు దిట్టమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

PN

TENSION

హైదరాబాద్ లోని గాంధీ హాస్పటల్ వద్ద డిఎస్.సి ఆశావహులు నిరసనకు దిగి ఆసుపత్రిలో వెళ్ళడానికి ప్రయత్నించడంతో ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. ప్రభుత్వం ఎన్నికలో ఇచ్చిన హామీ మేరకు గ్రూప్-2, గ్రూప్ -3 ఖాళీల పెంపుదల, గ్రూప్-1 మెయిన్ ఎంపిక ఒకటి ఇస్ట్ వంద శాతం నిష్పత్తిలో జరగాలని డిమాండ్ చేస్తూ, గత ఎనిమిది రోజుల నుంచి నిరాహార దీక్ష చేస్తున్న మోతిలాల్ నాయక్ ను పరామర్శించేందుకు వెళుతున్న క్రమంలో వారిని పోలీసులు అడ్డుకోవడంతో ఈ ఉద్రిక్తత నెలకొంది. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో హామీలు ఇచ్చి మోసం చేసిందని వారు విమర్శించారు. ఇలా ఉండగా, మోతీలాల్ నాయక్ ను కలుసుకునేందుకు గాంధీ ఆసుపత్రికి వెళ్ళిన బి.ఆర్.ఎస్ ఎమ్.ఎల్.ఏ పి.రాజేశ్వరరెడ్డి, తదితరులను పోలీసులు అరెస్టు చేశారు.

SHANKAR

MUSI

మూసి నది అభివృద్ధి సంస్థ, తెలంగాణ ప్రభుత్వ సహకారంతో హైదరాబాద్ రీసైకలింగ్ రెవల్యూషన్ అనే సంస్థ ప్రత్యేక మూసి నది వారసత్వ విహారాన్ని ఏర్పాటు చేస్తోంది. హైదరాబాద్ నగరంలో ఈ నది సాంస్కృతిక ప్రభావం తెలుసుకునేందుకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ విహారం ఆదివారం జరుగుతుంది. నగరానికి చెందిన చరిత్రకారుడు హసీబ్ యహ్మద్ నాయకత్వంలోని ఈ విహారం ద్వారా నగరంలో చారిత్రక భవనాలను సందర్శకులకు పరిచయం చేస్తారు. పాత నగరం వారసత్వ సంపదను పరిచయం చేస్తారు. ప్రభుత్వం చేపట్టే పునరుజ్జీవ ప్రాజెక్టులను వివరిస్తారు. మరిన్ని వివరాలకు 9701744814, 7981323170 కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చు.

PN

**HC-KCR:** In a setback to Bharat Rashtra Samithi president and former Chief Minister K Chandrasekhar Rao (KCR), the Telangana High Court today dismissed his petition questioning the legitimacy of a judicial commission set up by the state government to inquire into alleged irregularities in the power sector. The court dismissed the petition filed by Chandrasekhar Rao, agreeing with the government's argument justifying the need to probe the previous regime’s decisions. The state Government had appointed a commission headed by Justice L Narasimha Reddy on March 14 this year to investigate allegations of irregularities in the construction of the Yadadri and Bhadradri thermal power stations, as well as power purchase agreements with Chhattisgarh. MIDDAY 10

**BABLI:** All the 14 gates of the Babli project located in Dharmabad taluk of Nanded district in Maharashtra were opened today as per the standing orders of the Supreme Court. Water from the project built on Godavari was released in the presence of the irrigation officials from both Maharashtra and Telangana. The

project gates are to be opened on July 1 every year and kept open till October 28 to ensure monsoon inflows reach the Sriram Sagar Project, a major irrigation project, 80 km downstream. Inflows into Medigadda barrage of the Kaleshwaram lift irrigation scheme (KLIS) also witnessed a sudden rise to about 12000 cusecs since yesterday. Part of the inflows were being received from the Annaram barrage on Godavari, and Pranahita river also started adding to the inflows at Medigadda. Officials said interim works taken up on Medigadda barrage were nearing their completion and would not have any impact on its maintenance. DESK 12

**TBGKS:** Members of Telangana Boggu Ghani Karmeeka Sangham (TBGKS) launched a stir against privatization of coal blocks by the Union government at underground mines and opencast mining projects across Mancherial district today. TBGKS vice president Pettem Laxman said the Union began a phased-manner stir against Centre's move to auction the coal blocks and to privatise the coal mines. He demanded it to cancel the auction of coal blocks. The protesters wore black badges and expressed their resentment against auction of coal blocks in Srirampur, Mandamarri and Bellampalli Areas. They submitted a petition to officials of SCCL urging them to stop auctioning. PTC/MNCL 9

**TENSION:**Tension prevailed at Gandhi Hospital today when aspirants of Groups and DSC reached the hospital at Musheerabad and tried to force their way to meet hospitalised Motilal Naik, a job aspirant who was on hunger strike for the last 8 days demanding the State government to fulfil its election assurances including enhancement of Group – II and III vacancies, and selection for Group I main 1:100 ratio. A large number of unemployed youth gathered at the hospital and the police forces deployed in the medical college campus prevented them from gaining entry. The protesters demanded State government immediately take measures to implement their election promises. They charged that State government had betrayed them after making several promises including increasing Group – II and

III posts during the State Assembly elections. Meanwhile Hyderabad city Police today arrested BRS MLA P. Rajeshwar Reddy and other leaders when they reached Gandhi Hospital to meet Motilal Naik who is recuperating at Gandhi Hospital. They were shifted to various police stations. SHANKAR 14

**MUSI :** The Hyderabad Cycling Revolution in collaboration with Musi River Front Development Corporation and Telangana government will be hosting a unique 'Musi River Heritage Ride', exploring the cultural influence of the river on Hyderabad city. The tour is scheduled to be held on Sunday. The ride will be led by city-based historian Haseeb Ahmed who will take participants through landmark buildings, giving a glimpse into the heritage of the old city and rejuvenation projects by the government will also be explored. For further details one can contact Ravi or Anjani at 9701744814 and 7981323170. PN 8

**BTPS:** The unexpected shutdown of Bhadradri Thermal Power Station (BTPS) due to a lightning strike and a boiler tube leak in Kothagudem Thermal Power Station (KTPS) in Paloncha of Kothagudem district is likely to result in a shortage of power in the State. Due to shutdown of two plants, generation of about 1320 megawatts of power has stopped. According to Energy Department officials, there was a huge shortfall in supply to State grid due to disruption in production in these two plants. In KTPS, an 800 MW unit was not functioning due to a boiler tube leak and another 250 MW unit was under annual maintenance. Similarly, at BTPS plant, a 270 MW unit was damaged after being struck by lightning. PTC/BKGM 9

**BRS LETTER:** The Bharat Rashtra Samithi (BRS) demanded the Congress government to establish a special task force to crack a whip on ganja and drugs sale and curb such activities. Qutbullapur BRS MLA KP Vivekanand in a letter to Chief Minister Revanth Reddy today reminded the Chief Minister that the BRS government had established special wings to curb drug menace in the State. However, he said since the last few months, many youth have been getting

addicted to drugs and ganja, which was being sold at pan shops and provision stores. With easy availability of drugs and ganja, youth are consuming them at isolated places and indulging in violent activities. He demanded the State government to initiate stern action against drug peddlers. PN 10

**CRIMINAL LAWS:** Union Home Minister Amit Shah has said that the three criminal laws, which came into effect from today, will lead to the most modern criminal justice system in the country. He said the criminal justice system is now completely 'Swadeshi' and embedded in Indian ethos after independence. Briefing media in New Delhi about the three criminal laws, Shah said the new laws will ensure speedy justice, and victim's rights. He added that earlier, only the rights of the Police were protected but now, victims' and complainants' rights will also be protected. The Home Minister said government has abolished the sedition law with new provisions against anti-national activities. He said priority in new laws has been given to crimes against women and children. Shah also informed that heinous crime of gang rape will now attract 20-year imprisonment or life imprisonment, rape of a minor will attract death penalty. The new laws also include the provision of online FIR. NSD 12

**CASE:** The first case criminal case under new Bharatiya Nyaya Sanhita, 2023, (BNS) has been registered at the Rajendranagar police station under Cyberabad Police Commissionerate today. An FIR under 104 of the BNS has been registered following the death of Ganesh, a driver, who crashed his car into the divider on the PVNR Expressway, causing the vehicle to topple upside down. The police said they have booked a case under the new law and took up investigation. Nirmal district also registered the first case of a accidental death at Narsapur (W) village in Laxmanachanda mandal under Bharatiya Nagarik Suraksha Samhitha. PTC/NRML/HYD 9

**CM MEET GOVERNOR:** Chief Minister A Revanth Reddy today met the Governor C. P. Radhakrishnan at Raj Bhavan in Hyderabad. Revanth Reddy's meeting with Governor assumed significance amid rumours that a cabinet

expansion is expected to be taken up soon. During his recent visit to New Delhi, Revanth Reddy met former Congress president Sonia Gandhi, MP Rahul Gandhi and other senior leaders. The reason for meeting Governor was to discuss the forthcoming Telangana Assembly session. He also reportedly discussed Bills to be introduced in Assembly after commencement of the session and also took up issue of government assets distribution between Telangana and Andhra Pradesh as per Andhra Pradesh State Reorganization Act. MIDDAY

**RETEST RESULT:** National Testing Agency - NTA today declared the revised result of one thousand 563 candidates after NEET(UG) Re-Test. The NTA has also revised the rank of all Candidates after the re-test results. The NTA said in a release that revised Score Cards of all Candidates are available on its website. NSD

**HEADLINES**

1. Union Home Minister Amit Shah says the three criminal laws will lead to most modern criminal justice system in the country.
2. Chief Minister Revanth Reddy today meets Governor C. P. Radhakrishnan at Raj Bhavan in Hyderabad.
3. the Telangana High Court dismisses his petition questioning legitimacy of Justice (Retrd.) L Narasimha Reddy judicial commission set up by State government to inquire into alleged irregularities in the power sector.
4. All 14 gates of the Babli project located in Nanded district lifted as per the standing orders of the Supreme Court.

**ORDER**

CRIMINAL LAWS – CASE – CM MEET GOVERNOR – HC KCR – RETEST RESULT -

**BREAK**

TBGKS – BABLI – BTPS - TENSION – BRS LETTER – MUSI – OTHER ITEMS IF ANY….